


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 04 జనవరి 2022 సంపుటి: 03 సంచిక: 127 పేజీలు: 4 వెల: రూ 3-00


## రైతన్నల ఖాతాల్లోకి రూ.1036 కోట్ల నగదు జమ



అమరావతి: వైఎస్సార్ రైతుభరోసా?పీఎం కిసాన్ కింద మూడోవిడత పెట్టుబడి సాయం జమ చేసింది. మొత్తం 50,58,489 మందికి రూ.1,036 కోట్లు జమ చేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ఈ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ మొత్తంతో కలిపి 2021?22 సీజన్‌లో రూ.6,899.67 కోట్లు జమ కాగా గడిచిన మూడేళ్లలో ఈ పథకం కింద రూ.19,812.79 కోట్లు పెట్టుబడి సాయం అందించినట్లయ్యింది. వైఎస్సార్ రైతుభరోసా?పీఎం కిసాన్ కింద ఏటా మూడు విడతల్లో రూ.13,500 చొప్పున అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే.

ఈ ఏడాది ఇప్పటికి రూ.5,863 కోట్లు జమ

2021?22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే రెండు విడతల్లో 50.37 లక్షల రైతు కుటుంబాలకు రూ.5,863.67 కోట్లు జమచేశారు. ఈ మొత్తంలో వైఎస్సార్ రైతుభరోసా కింద రూ.3,848.33 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమచేయ గా, పీఎం కిసాన్ కింద రూ.2,015.34 కోట్లు కేంద్రం కేటాయించింది. లబ్ధిపొందిన వారిలో 48,86,361 మంది భూ యజమానులు కాగా, 82,251 మంది ఆర్‌ఓఎఫ్‌ఆర్?దేవదాయ భూములు సాగుచేస్తున్న రైతులతోపాటు 68,737 మంది కౌలుదారులున్నారు. భూ యజమానులకు రూ.7,500 చొప్పున రైతుభరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం జమచేయగా, పీఎం కిసాన్ కింద కేంద్రం అందించిన రూ.4వేలు సర్దుబాటు చేసింది. ఇక తొలిరెండు విడతల్లో అర్హత పొందిన 1,50,988 మంది కౌలుదారులు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ రైతులకు మాత్రం రెండు విడతల్లో రూ.11,500 చొప్పున రైతుభరోసా కింద రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా జమచేసింది.

ఇప్పుడు మూడో విడతలో ఇలా..

ఇక మూడో విడతలో 48,86,361 మంది భూ యజమానులకు పీఎం కిసాన్ కింద రూ.2వేల చొప్పున రూ.977.27 కోట్లు జమచేయనుండగా, గతంలో అర్హత పొందిన 1,50,988 మంది ఆర్‌ఓఎఫ్‌ఆర్, కౌలుదారులకు రూ.2వేల చొప్పున వైఎస్సార్ రైతుభరోసా కింద రూ.30.20 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమచేస్తోంది. కొత్తగా సాగుహక్కు పత్రాలు (సీసీఆర్‌సీ) పొందిన 21,140 మంది కౌలుదారులకు వైఎస్సార్ రైతుభరోసా కింద ఒకేవిడతగా రూ.13,500 చొప్పున రూ.28.53 కోట్లు నేడు రాష్ట్ర ప్రభుత్వం జమచేస్తోంది.

మూడు విడతలు కలిపి 2021?22లో 50,58,489 మందికి రూ.6,899.67 కోట్లు పెట్టుబడి సాయం అందించినట్లు అవుతుంది. ఈ మొత్తంలో వైఎస్సార్ రైతుభరోసా కింద రూ.3,907.06 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమచేస్తుండగా, పీఎం కిసాన్ కింద రూ.2,992.61 కోట్లు కేంద్రం అందిస్తోంది. లబ్ధిపొందిన వారిలో 48,86,361 మంది భూ యజమానులు, 82,251 మంది ఆర్‌ఓఎఫ్ ఆర్?దేవదాయ భూముల సాగుదారులు, 89,877 మంది భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాగుదారులున్నారు. ఇక సామాజిక తనిఖీలో భాగంగా రైతు భరోసా లబ్ధిదారుల జాబితాలను ఆర్బీకేల్లో ప్రదర్శించనున్నారు.

## ప్రధాని మోదీతో ముగిసిన సీఎం జగన్ భేటీ





న్యూఢిల్లీ: ప్రధాని మోదీలో సీఎం జగన్ భేటీ ముగిసింది. ఒక రోజు ఢిల్లీ పర్యటనలో ఆయన బిజీబిజీగా గడిపారు. సుమారు గంటపాటు ప్రధాని మోదీతో జగన్ సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. కాసేపట్లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో జగన్ భేటీకానున్నారు. రాత్రి కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అవుతారు. రేపు ఉదయం 9:30కు హోంమంత్రి అమిత్‌షాతో జగన్ సమావేశం కానున్నారు. అయితే జగన్ ఢిల్లీ పర్యటన వెనుక రాజకీయ కోణం ఉందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి. బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసును సీబీఐ ఛేదిస్తుండడం.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి సహా ఇతర ముఖ్యుల చుట్టూ ఉచ్చు బిగించడం, అవినాశ్ ప్రధాన అనుచరుడు శివశంకర్‌రెడ్డిని అరెస్టుచేయడం దీనికి నిదర్శనమని చెబుతున్నాయి. ఇలాంటి తరుణంలో అవినాశ్‌రెడ్డిని సీబీఐ అదుపులోకి తీసుకుంటే రాజకీయంగా తనకు చాలా నష్టం కలుగుతుందన్న అభద్రతా భావానికి జగన్ లోనయ్యారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అన్నిటికీ మించి అక్రమాస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిందని.. జగన్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తోందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జగన్ ఢిల్లీ వెళ్తున్నారని అంటున్నాయి.

## ఎన్టీఆర్ విగ్రహాల విధ్వంసంతో వైసీపీ పతనాన్ని కొని తెచ్చుకుంటోంది: నారాలోకేష్

అమరావతి: ప్రభుత్వంపై వెల్లువెత్తుతోన్న ప్రజాగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు విగ్రహాల ధ్వంసానికి వైసీపీ తెగబడటం చాలా దుర్మార్గమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిన్న దుర్గి, నేడు తాడికొండలో మహానాయకుడు ఎన్టీఆర్ విగ్రహాలని విద్వేషంతో పగలగొట్టారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్షంపైనా, ప్రశ్నించే ప్రజలపైనే కాదు.. దేవతామూర్తులు, మహనీయుల విగ్రహాలపైనా దాడులు సర్వసాధారణమైపోయాయని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహాల విధ్వంసంతో వైసీపీ తన పతనాన్ని తానే కొని తెచ్చుకుంటోందన్నారు. అధికార మదంతో రహదారిపై ఉన్న విగ్రహాలను కూలగొడుతున్న జగన్‌రెడ్డి అండ్ కో... ప్రజలు తమ గుండె గుడిలో కట్టుకున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎప్పటికీ కూలదోయలేరని నారా లోకేష్ పేర్కొన్నారు.



## విగ్రహాల ధ్వంసం కొనసాగితే తిరుగుబాటు తప్పదు: చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మహనీయుల విగ్రహాల ధ్వంసం కొనసాగితే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలపై జరుగుతున్న ప్రణాళికాబద్ధమైన దాడుల్లో పోలీసుల అలసత్వం తగదని హితవు పలికారు. వివిధ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చకొట్టే కుట్రలో భాగంగానే వైకాపా జడ్పీటీసీ సభ్యుడు సెట్టిపల్లి యలమంద.. ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గుంటూరు జిల్లా దుర్గిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అంశంపై డీజీపీ గౌతమ్ సవాంగ్‌కు చంద్రబాబు లేఖ చేశారు."అధికార వైకాపా నాయకుల అండదండలతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో జూన్ 2019 నుంచి ఈ తరహా ఘటనలు కొనసాగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కే ప్రయత్నంలో భాగంగా అధికార పార్టీ నేతలు గూండాలను ప్రోత్సహిస్తూ ఎన్టీఆర్, అంబేడ్కర్ లాంటి వారి విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలను పోలీసులు అదుపులోకి తీసుకోవటం తగదు. ఇలాంటి విధ్వంసక చర్యలను మరింత విస్తరించకుండా పోలీసులు నియంత్రించాలి. దాడులను ప్రోత్సహించడంలో పోలీసుల సహకారం ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. దీనిపై విచారణ జరిపి దోషులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయాలి. పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దాడులను నియంత్రించవచ్చు" అని చంద్రబాబు వెల్లడించారు.

## పక్కదోవ పట్టించడానికే ఆ రాతలు: మంత్రి కన్నబాబు

అమరావతి: గుడ్ గవర్నెన్స్ ఇండెక్స్‌లో ఏపీ వ్యవసాయ శాఖ ముందు ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం చూపిన ప్రగతి దేశంలో ఎక్కడా లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కింద రూ.1036 కోట్లు రైతుల అకౌంటులో వేశారన్నారు. గతంలో క్రమంగా లబ్ధిదారుల సంఖ్య తగ్గించే వారు.. కానీ తాము లబ్ధిదారుల సంఖ్య పెంచుకుంటూ వెళ్తున్నామని పేర్కొన్నారు. అటవీ, దేవాదాయ భూములు సాగుచేసే రైతులకు కూడా సాయం అందిస్తున్నామని తెలిపారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరూ లేరన్నారు. చెప్పిన దాని కన్నా ఎక్కువగా పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్నారు. తొలుత 45 లక్షల రైతులకు ఇస్తే.. ప్రస్తుతం 50.58 లక్షల మందికి ఇస్తున్నామని.. ఇంకా ఎవరైనా అర్హత ఉండి దరఖాస్తు చేసుకుంటే ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. "రైతులకు సేవ చేసేందుకు సీఎం ద్విముఖ వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. గ్రామ స్థాయిలో మనం ఏర్పాటు చేసిన ఆర్బీకేలు అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రశంసిస్తున్నాయి. ఈ ఆర్బీకేలు అర్బన్ ప్రాంతంలోనూ అవసరమని కోరుతున్నారు. అది కూడా పరిశీలిస్తున్నాం. అందువల్లే పెద్దఎత్తున వ్యవసాయ రంగంలో అభివృద్ధి కనిపిస్తోందని" కన్నబాబు అన్నారు. "రాజకీయం కోసం కొంత మంది విమర్శలు చేస్తూనే ఉంటారు. మేము రైతు భరోసా లాంటి ఏ పెద్ద కార్యక్రమం చేసినా దాన్ని పక్కదోవ పట్టించడానికి ఏదో ఒక రాతలు రాస్తూనే ఉన్నారు. బోర్ల కింద వరి కంటే అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటలు పండించండి అని మేము సలహా మాత్రమే ఇచ్చాం. అసలు వరి పండించవద్దని మేము చెప్పినట్లు చంద్రబాబు వక్రీకరించారు. చంద్రబాబు కడుపు మంటని అర్థం చేసుకుంటాం. కానీ పచ్చ పత్రికలు కూడా అదే పని చేస్తున్నాయి. చెప్పిన దానికన్నా ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా పథకాలు ఇస్తున్న ప్రభుత్వం మాది" అని కన్నబాబు పేర్కొన్నారు.



## ఒమిక్రాన్ కేసులతో అలెర్ట్

హైదరాబాద్ జనవరి 3, (న్యూస్ పల్స్)దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా మళ్ళీ కరోనా కేసులు నమోదతో పాటు.. ఒమిక్రాన్ కేసులు పెరుగుతున్న వేళ .. ప్రభుతం అలెర్ట్ అయ్యింది. తాజాగా ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ శనివారం బి.ఆర్.కె.ఆర్ భవన్ లో సంబంధిత ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కోవిడ్ పరిస్థితిని సమీక్షించారు. ఒమిక్రాన్, కోవిడ్ కేసుల వ్యాప్తి నేపథ్యంలో కోవిడ్ నిబంధనల మేరకు మతపరమైన, రాజకీయ మరియు సాంస్కృతిక సంబంధిత కార్యక్రమాలతో సహా అన్ని రకాల ర్యాలీలు, బహిరంగ సమావేశాలకు అనుమతి ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు ప్రజా రవాణాలో, దుకాణాలు, మాల్స్, సంస్థల నిర్వహణలు, ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాలు పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని , భౌతిక దూరాన్ని పాటించాలని తెలిపారు. అంతేకాదు కార్యాలయాలు, పాఠశాల ఆవరణలను తరచుగా శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని.. ఐఆర్ థర్మామీటర్ లేదా థర్మల్ స్కానర్, శానిటైజర్ సదుపాయలు ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో సిబ్బంది, విద్యార్థులు మాస్కులు ధరించి కోవిడ్ నిబంధనలను పాటించేలా చూడాలని పాఠశాలలు, విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించని వారిపై రూ.1000 జరిమానా విధించే ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు చేయాలని సోమేష్ కుమార్ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. సీనియర్ సిటిజన్లు, దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని సోమేష్ కుమార్ పేర్కొన్నారు.

## ఏపి లో ఏ క్షణాన్నైన పార్టీ పెడతా!..

### వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ జనవరి 3 ఆంధ్రప్రదేశ్‌లో ఏపి లో ఏ క్షనాన్నైన పార్టీ పెడతా నంటూ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ పెడతారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో షర్మిల స్పందించారు.. ఏపీలో రాజకీయ పార్టీ ఏర్పాటుపై మీడియా అడిగిన ప్రశ్నకు షర్మిల చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చారు. రాజకీయ పార్టీ ఎప్పుడైనా పెట్టవచ్చు... పెట్టకూడదనే రూల్ ఏమీ లేదుకదా? అని వ్యాఖ్యనించారు. కొంత కాలంగా సోదరుడు జగన్ తీరుపై షర్మిల ఆగ్రహంగా ఉన్నారు. మొన్న పులివెందుల వెళ్లినప్పుడు కూడా జగన్, షర్మిల మధ్య వాగ్వాదం జరిగిందనే వార్త గుప్పుమంది. అంతేకాదు జగన్ ఏపీలో ఉండి ఇక్కడ తెలంగాణలో తనకు నష్టం కలిగిస్తున్నారని షర్మిల అభిప్రాయం పడుతున్నట్లు సమాచారం. వాటన్నింటికి తెరదించేలా ఏపీలో కూడా షర్మిల పార్టీ పెడతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదే అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు షర్మిల వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చారు. రాజకీయ పార్టీ ఎక్కడైనా పెట్టొచ్చని అన్నారు. తామెుక మార్గాన్ని ఎంచుకున్నామని, ఈనెల 19 లేదా 20 నుంచి పాదయాత్రకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. రైతు ఆవేదన యాత్రకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారని, కరోనా నిబంధనలు పాటిస్తామంటున్నా అనుమతి ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రం నిబంధనలు అడ్డురావా? అన్ని ప్రశ్నించారు. నిబంధనల వంకతో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని షర్మిల మండిపడ్డారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి

చిత్తూరు చిత్తూర్ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు, భూగర్భ వనరులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాక్సినేషన్ ప్రారంభించారు. తిరుపతి లోని 18వ వార్డు సచివాలయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం కు అయనహాజరైయారు. మంత్రి ఆధ్వర్యంలో ఇద్దరికి వ్యాక్సినేషన్ వేసారు. 15 ఏళ్ల నుండి 18 ఏళ్ళ వయస్సు వారికి నేటి నుండి కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఇది. మంత్రి మాట్లాడుతూ చిత్తూర్ జిల్లాలో 15 నుండి 18 సంవత్సరాల వయస్సు వారు 2.10 లక్షల మంది ఉన్నారు. అందరికి కోవాక్సిన్ అందుబాటులోకి తెచ్చాం. జిల్లాలో 1312 గ్రామ, వార్డు సచివాలయాల్లో, 141 పి.హెచ్.సి లలో వ్యాక్సినేషన్ అందిస్తున్నాం. మొత్తం 1453 కేంద్రాల్లో కి వెళ్ళి ఆ వయస్సు వారు వ్యాక్సిన్ తీసుకోవచ్చు. ఓమిక్రాన్ నేపథ్యంలో విద్యార్థులందరు ముందుకు వచ్చి వ్యాక్సిన్ వేసుకోవాలి. వ్యాక్సినేషన్ కోసం పటిష్ట ఏర్పాట్లు చేసిన జిల్లా వైద్యాధికారులని అభినందిస్తున్నాని అన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 04 జనవరి 2022

## భారీగా హడావిడి పెళ్లిళ్లు

బాలికల వివాహ వయస్సు పెంపునకు ఉద్దేశించిన బాల్య వివాహాల నిషేధం (సవరణ) బిల్లు– 2021తో దేశ వ్యాప్తంగా హడావుడి పెళ్లిళ్లు పెరిగాయి. ఈ బిల్లు చట్టంగా మారితే బిడ్డ పెళ్లి ఆలస్యమవుతుందని ఆడపిల్లల తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఇది పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ పరిశీలనలో ఉంది. ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్, పార్సీ మ్యారేజ్ అండ్ డైవోర్స్ యాక్ట్, ముస్లిం పర్సనల్ లా (షరియత్), అప్లికేషన్ యాక్ట్ , ది స్పెషల్ మ్యారేజ్ యాక్ట్, హిందూ మ్యారేజ్ యాక్ట్, ఫారిన్ మ్యారేజ్ యాక్ట్ ? ఈ ఏడు వ్యక్తిగత చట్టాలను ఈ బిల్లుతో సవరిస్తారు. కాబట్టి కొత్త చట్టం అన్ని వర్గాలకు వర్తిస్తుంది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొంత వరకు మహిళా సాధికారతకు తోడ్పడుతుందనటంలో సందేహం లేదు. అలాగే బాల్య వివాహాల వెనుక ఉన్న అవిద్య లేమి, పేదరికం వంటి మూల కారణాల పరిష్కారానికి సాయపడుతుంది. కానీ, ఈ బిల్లు చట్ట రూపం తీసుకుంటే తమ కూతురు వివాహం చాలా ఆలస్యం అవుతుందని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సవరణ చట్టం రాక ముందే వివాహం చేస్తున్న సంఘటనలు దేశ వ్యాప్తగా పెరిగాయి.ప్రతిపాదిత బిల్లు ప్రకారం 21 ఏళ్లు నిండకుండా ఆడపిల్లకు వివాహం చేయటం నేరం. కాబట్టి, సంబంధం రెడీగా ఉన్న వారు హడావుడి పెళ్లి చేసేస్తున్నారు. ఏడాది, రెండేళ్ల ఆగుదామని అనుకున్న తల్లిదండ్రులు కూడా ఇప్పుడు తొందరపడుతున్నారు. అమ్మాయి వివాహ వయస్సు ఒకేసారి మూడేళ్లు పెరగటం వారి ఆలోచనలను మార్చేసింది. ముఖ్యంగా ముస్లింలో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. హైదరాబాద్ పాతబస్తీ మసీదుల్లో నిత్యం నిఖా సందడి కనిపించటం దీనిని సూచిస్తోంది. ఈ హడావుడి పెళ్లిళ్లలో వధువులు అందరూ 18 నుంచి 20 ఏళ్ల లోపు వారే. వారిలో చాలా మందికి కొన్ని మాసాలలో నిఖా జరగాల్సి ఉంది. ఐతే, బిల్లు ఆమోదం పొందుతుందనే భయంతో ఇరువైపుల కుటుంబాలు వెంటనే వివాం జరిపిస్తున్నారు. వారు తమ కూతురు పెళ్లికి మరో రెండు మూడేళు వేచి చూడాలనుకోవటం లేదు.ఎక్కువ మంది ఆడిపిల్లలున్న తల్లిదండ్రులు పెళ్లికి త్వరపడటం సహజం."నాకు ముగ్గురు ఆడ పిల్లలు.. వారిలో కనీసం ఒకరికి ఇప్పుడు పెళ్లి చేయాలి. కాబట్టి మరో రెండేళ్లు ఎలా ఎదురుచూడగలను"అని ఓ తల్లి అంటోంది. అందుకే ఆమె తన 19 ఏళ్ల కూతురుకు స్థానిక మసీదులో నిఖా జరిపించింది.కూతురు పెళ్లికి డబ్బు కోసం గల్ఫ్ వెళ్లాడో తండ్రి. 2022లో పెళ్లి చేయాలనుకున్నారు. ఇంతలో బిల్లు వార్త వచ్చింది. దాంతో హడావుడిగా పెళ్లికి సిద్ధమయ్యారు. ఇలాంటి కారణాలతో ఇప్పుడు చాలా పెళ్లిళ్లు జరుగుతున్నాయి.ఐతే, ఆర్థిక కారణాల వల్ల చాలా మంది అప్పగింతల కార్యక్రమం 'విదాయి'ని వాయిదా వేస్తున్నారు. వివాహ సమయంలో పెళ్లి కూతురు తల్లిదండ్రులు తప్పనిసరిగా కొంత ఫర్నిచర్, బంగారం, బట్టలు, నగదుతో ఆమెను అత్తవారింటికి పంపించాలి. లాక్‌డౌన్ వల్ల ఉద్యోగం కోల్పోయి ఇప్పుడు కుటుంబం గడవడానికే కష్టపడాల్సి వస్తోందని ఐదుగురు కూతుళ్లు ఉన్న ఓ యాభై ఏళ్ల తండ్రి అంటున్నాడు. దాంతో, ముందు నిఖా చేసి విదాయి కోసం కొన్ని నెలల గడువు కోరుతున్నారు.కేసీఆర్ షాదీ ముబారక్ పథకం పేద ముస్లిం కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది. 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన అమ్మాయి వివాహానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందుతుంది. పేద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉద్దేశించిన పథకం ఇది. దాంతో వారు ఇప్పుడు నిఖా చేసి షాదీ ముబారక్ కు దరఖాస్తు చేసుకుంటున్నారు. రెండు మూడు నెలలో వారికి లక్ష రూపాయలు అందుతుంది. అది విదాయికి ఉపయోగపడుతుంది. రాబోవు రోజులలలో పాతబస్తీలో వరుసగా వందాలాది నిఖాలు జరగనున్నాయి.ప్రతిపాదిత బిల్లుపై ముస్లిం మతపెద్దలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇది ముస్లిం పర్సనల్ లా లోకి చొరబడటమేని మండిపడుతున్నారు. ఇస్లాం ప్రకారం ఆడపిల్ల యుక్త వయస్సు వచ్చిన తర్వాత ఎప్పుడైనా వివాహం చేసుకోవచ్చని అంటున్నారు. ముస్లింలు మాత్రమే కాదు హిందూ కులుంబాలలో కూడా ఈ ధోరణి కనిపిస్తోంది. హర్యానా, రాజస్తాన్ సహా దేశ వ్యాప్తంగా ఈ హడావుడి పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. అమ్మాయికి పద్దెనిమిదేళ్లు నిండటం ఆలస్యం వారంలో పెళ్లి కానిచ్చేస్తున్నారు. సంబంధం కుదిరితే చదువు మాన్పించి పెళ్లి పీటలు ఎక్కించే పరిస్థితి కనిపిస్తోంది.హర్యానాలో ఆడపిల్లల తల్లిదండ్రులు వరుల వేట వేగం పెంచారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో కూడా ఈ పరిస్థితి ఉంది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలోనే ఈ హడావుడి పెళ్లిళ్లు ఎక్కువగా జరుగుతున్నాయి. హర్యానాలోని మేవాత్ ప్రాంతంలో ఇటీవల కేవలం రెండు రోజులలో 450 వివాహాలు జరిగాయి. వాటిలో 180 మాత్రమే ప్లాన్ ప్రకారం జరిగిన పెళ్లిళ్లు. మిగతావన్నీ హడావుడిగా చేసినవే. కోర్టు వివాహాలు కూడా పెరుగుతున్నాయి. గుర్‌గావ్‌లో మామూలుగా రోజుకు ఐదారు దరఖాస్తులు వస్తుండేవి. కానీ ఇప్పుడు ఇరవై వరకు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. కోర్టు పెళ్లిళ్లతో పాటు టెంపుల్ మ్యారేజెస్ కూడా పెరిగాయి.అర్థికంగా బలహీన వర్గాలే కాదు ..ధనిక సంప్రదాయవాద కుటుంబాలలోనూ ఇదే పరిస్థితి. వీలైనంత త్వరగా ఆడపిల్ల పెళ్లి చేసి పంపేందుకు ప్రయత్నిస్తున్నారు.

# జనాలు కాపు కాస్తారా

విజయవాడ, జనవరి 3, (న్యూస్ పల్స్)ఏపీలో అత్యధికంగా ఉన్న కాపులు ఏకమయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇంతకాలం గెలుపోటములని డిసైడ్ చేస్తూ..వేరే వాళ్ళని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్న కాపులు..ఈ సారి అధికారం దక్కించుకోవాలని చూస్తున్నారు. అసలు ఏపీలో అత్యధిక ఓట్లు కాపు కులానికే చెందినవే. వారు ఇంతకాలం వేరే కులం చేతుల్లో ఉన్న పార్టీలని అధికారంలోకి తీసుకురావడానికి పనిచేశారు. కానీ ఈ సారి మాత్రం కాపుల చేతుల్లోనే అధికారం ఉండాలని డిసైడ్ అయ్యారు. ఆ దిశగానే ఏపీలోని కాపులు నేతలు ఒక చోట చేరారు.అన్నీ పార్టీల్లో ఉన్న కొందరు కాపు నేతలు..తాజాగా హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. చిరంజీవి, పవన్ మాదిరిగా ఫెయిల్ అవ్వకుండా కాపులు అధికారం దక్కించుకోవాలని నిర్ణయించుకున్నారు. కాకపోతే ఇప్పుడున్న పరిస్తితుల్లో వైసీపీ–టీడీపీలని దాటి పవన్ నేతృత్వంలోని జనసేన అధికారంలోకి రావడం జరిగే పని కాదు. పైగా కాపు నేతలు వైసీపీ–టీడీపీల్లోనే ఎక్కువ ఉన్నారు. ప్రాక్టికల్‌గా చూస్తే ఇదే నిజం. ఇప్పుడు ఆ రెండు పార్టీలని దాటి వేరే పార్టీని గెలిపించడం కష్టం.అందుకే ప్రస్తుతానికి కాపు నేతలు ఒకటి డిసైడ్ అయ్యారు. ఎవరికి వారు వేరు వేరు పార్టీల్లో ఉన్నారు. అలా వేరే పార్టీల్లో ఉంటూనే కాపు కులానికి ఎక్కువ ప్రాధాన్యత దక్కేలా చూసుకోవాలని నేతలు డిసైడ్ అయ్యారు. ఇక అంతవరకు అంతా బాగానే ఉంది?కానీ ఈ సారి కాపులు ఎవరికి మద్దతు తెలపాలనే విషయంపై కూడా కాస్త క్లారిటీ వస్తున్నట్లు కనిపిస్తోంది.మెజారిటీ కాపు నేతలు వైసీపీకి యాంటీగానే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఎలాగో కాపులు వైసీపీకి అనుకూలంగా పనిచేశారు. కానీ ఈ సారి ఆ పరిస్తితి కనిపించడం లేదు. పైగా పవన్ కల్యాణ్..టీడీపీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే ఈ సారి టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి కాపులు కృషి చేసేలా ఉన్నారు. మరి చూడాలి ఏపీలో కాపుల రాజకీయం ఎలా ఉంటుందో?జేడీ హాజరుపై చర్చలుఆయన అసలు పేరు వి.వి. లక్ష్మీనారాయణ. కానీ జేడీ లక్ష్మీనారాయణగా పేరు స్థిరపడిపోయింది. దీనికి కారణం ఆయన నిజాయితీ గల అధికారిగా పేరు తెచ్చుకోవడమే. జగన్ పై సీబీఐ కేసులను జేడీయే విచారించారు. దీంతో ఆయన పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమోగిపోయింది. జగన్ అభిమానులు జేడీని వ్యతిరేకించినా ఎక్కువ మంది ఆయనను అభిమానించారు. అందుకు కారణం ఆయనకున్న ట్రాక్ రికార్డు మాత్రమే. సరే జేడీ లక్ష్మీనారాయణ సీబీఐ అధికారిగా ఇంకా సర్వీసు ఉన్నప్పటికీ ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. కొత్త పార్టీ పెడతారని భావించారు. ఆయన జనసేనలో చేరినా ఎవరూ ఆక్షేపించలేదు. విశాఖపట్నం పార్లమెంటుకు పోటీ చేసి గట్ట ?పోటీ ఇచ్చారు. జేడీ లక్ష్మీనారాయణ ఓటమి పాలయినా ఆయన జనం అత్యధికంగా మద్దతు పలికారు. దానికి కారణం ఆయన మీద ఉన్న సాఫ్ట్ కార్నర్ మాత్రమే.. అలాంటి జేడీ లక్ష్మీనారాయణ కాపు సామాజికవర్గం సమావేశాలకు హాజరు కావడం చర్చనీయాంశమైంది. ఆయన కూడా కులం ముద్ర వేసుకున్నారు. ఇప్పటి వరకూ ఆయన ఒక సామాజికవర్గానికి చెందిన వారుగా ఎవరూ చూడలేదు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కులాలు బలంగా పనిచేస్తాయి. తమ కులం వారినే ఆయా సామాజికవర్గాలు అక్కున చేర్చుకుంటాయి. కానీ జేడీ లక్ష్మీనారాయణ విషయంలో ఇప్పటి వరకూ కులం చూడలేదు. ఆయనను ఒక నిజాయితీగల అధికారిగానే చూశారు. తప్పటడగేనా? కులాలు, మతాలకు అతీతంగా అధికారిగా పనిచేసిన జేడీ లక్ష్మీనారాయణ ఇప్పుడు ఒక కులానికే పరిమితమైన నేతగా మిగిలిపోయారు. కాపు సామాజికవర్గం సమావేశాల్లో పాల్గొని ఆయన రాజకీయంగా తప్పటడుగు వేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత సామాజికవర్గం గురించి ఆలోచించడంలో తప్పులేదు కాని, జేడీ వంటి వారు ఇలాంటి సమావేశాలకు హాజరుకావడం రాజకీయాలకు మంచి సంప్రదాయం కాదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# పొత్తుల ప్రయత్నాల్లో టీడీపీ

విశాఖపట్టణం, జనవరి 3, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లు మాత్రమే సమయం ఉంది. 2024లో ఎన్నికలు జరగనున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఈ ఎన్నికలు అతి పెద్ద సవాల్. ఈ ఎన్నికల్లో గెలుపు చంద్రబాబుకు అత్యవసరం. తన పార్టీని, ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు విజయం చంద్రబాబుకు అవసరం. ఈ ఎన్నికల తర్వాత చంద్రబాబు రాజకీయంగా రిటైర్ మెంట్ తీసుకునే అవకాశం లేకపోలేదు. అందుకే వచ్చే ఎన్నికలు చంద్రబాబు చివరి ఛాన్స్ అనే చెప్పాలి. కానీ చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో గెలుపు అంత సులువు కాదు. ప్రధానంగా అన్ని వర్గాల్లో నమ్మకం కోల్పోయిన నేత చంద్రబాబు. ఆయన అధికారంలో ఉంటే ఒకలా, లేకుంటే మరోలా ఉంటారన్నది ఆయన పార్టీ నేతలే చెబుతుంటారు. అధికారంలో ఉన్నప్పుడు హామీలు, ప్రజలు చంద్రబాబుకు గుర్తుకు రారు. అదే ఆయనకు అసలు సమస్య. ఇప్పుడు ప్రజల మనస్సుల్లోనుంచి దానిని తొలగించాల్సి ఉంటుంది. మరోవైపు కొత్త ఏడాది సందర్భంగా ఈ రెండేళ్లు పోరాటాలను విస్తృతం చేస్తామని చంద్రబాబు చెప్పారు. ఈ ఏడాది ఆయన స్పీడ్ పెంచనున్నారని దీనిని బట్టి అర్ధమవుతుంది.

ఇప్పటికే నేతల్లో పార్టీ నాయకత్వం పట్ల నమ్మకం లేదు. 70 శాతం మంది నేతలు పూర్తి స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ముందు వారిని గాడిలో పెట్టాల్సి ఉంటుంది. అదే సమయంలో ఇన్ ఛార్జులు లేని నియోజవకర్గాలకు నియమించాల్సి ఉంది. దీంతో పాటు చంద్రబాబు పొత్తుల వ్యవహారాన్ని కూడా తేల్చాల్సి ఉంది. ఇప్పటికే జనసేన, కమ్యునిస్టు పార్టీలతో పొత్తు ఉంటుందన్న ప్రచారం జరుగుతుంది. దీంతో ఆ పార్టీలు బలంగా ఉన్న నియోజకవర్గాల్లో నేతలు డైలమాలో పడిపోయారు. పొత్తులు కుదుర్చుకుంటే కనీసం యాభై స్థానాల వరకూ చంద్రబాబు త్యాగం చేయాల్సి ఉంటుంది. అక్కడ పార్టీ నేతలను ముందుగానే మానసికంగా సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇన్ని సమస్యల మధ్య చంద్రబాబు పార్టీని ఎలా ముందుకు తీసుకెళతారన్నది ఆసక్తికరంగా మారింది.

# పందెం కోళ్లు..రెడీ



ఏలూరు, జనవరి 3, (న్యూస్ పల్స్)సంక్రాంతి బరికి సై అంటూ పందెంకోళు కాలు దువ్వుతున్నా యి. పండుగ దగ్గర పడుతున్న కొద్దీ సమరోత్సాహంతో కదం తొక్కు తున్నాయి. ప్రత్యేక శిక్షణ శిబిరాల్లో నిరంతర సాధనతో రాటుదేలుతూ ఈ సంక్రాంతికి నువ్వా నేనా అన్న రీతిలో సిద్ధమవుతున్నాయి. ఎలాగైనా పందెం కొట్టాలన్న కసితో పందెంరాయుళ్లు కూడా పందెం నీదా.. నాదా అంటూ ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. పందెంకోళ్ల వైభోగం చూసి ఒకపక్క జనం నోరెళ్లబెడుతుంటే.. మరోవైపు వాటి యజమానులు మాత్రం మురిసిపోతున్నారు. వందేల్లో పైచేయి కోసం తహతహలాడిపోతున్నారు. కోడి పందేలంటేనే గోదావరి జిల్లాలు.. ఇక భీమవరం, మెట్ట ప్రాంతాల్లో పండుగ మూడు రోజులు పందెం బరులు తిరునాళ్లను తలపిస్తాయి. భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తారు. కోడి పందేలను వీక్షించేందుకు ఇతర రాష్ట్రాల నుంచే కాదు, దేశ విదేశాల నుంచి ఎన్నారైలు గోదావరి జిల్లాలకు తరలివస్తారు. పందేల్లో డబ్బు సంపాదించాలని కొందరు, తమ సత్తా చాటాలని మరికొందరు పుంజులను బరుల్లోకి దింపుతారు. ఈ ఏడాది కూడా పందేలు భారీ ఎత్తున నిర్వహించేందుకు భీమవరం, పాలకొల్లు, నరసాపురం, గణపవరం, వీరవాసరం, ఐ.భీమవరం, ద్వారకాతిరుమల, తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, కొవ్వూరు, ఉంగుటూరు, భీమడోలు తదితర ప్రాంతాల్లోని పందెంరాయుళ్లు సిద్ధమవుతున్నారు. పండుగకు మరో రెండు వారాలు మాత్రమే సమయం ఉండటంతో బిజీబిజీగా గడుపుతున్నారు. ఎలాగైనా పందెం కొట్టాలనే లక్ష్యంతో సరైన పుంజును బరిలోకి దింపేందుకు పందెంరాయుళ్లు వాటి శిక్షణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. పుంజును పోటీలకు సిద్ధం చేసేందుకు దాదాపు ఏడాది ముందు నుంచే కసరత్తు ప్రారంభిస్తారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పందెం కోళ్ల శిక్షణ, పోషణకు యజమానులు సమయాన్ని వెచ్చిస్తున్నారు. ముందుగా వాటి గొంతులో నీటిని పోసి, కపం పోయేలా కళ్లి కొట్టడం, నోట్లో నీరు పోసి ఊదడం, ఒంట్లో కొవ్వు కరిగించేందుకు పొయ్యిపై అట్లపెనం పెట్టి, దానిపై నీరు చల్లి, ఆ నీటిని గుడ్డతో కోడి శరీరానికి రాయడం వంటివి చేస్తారు. కత్తిపోట్లు తట్టుకోవడానికి, ఒళ్లు గట్టిపడడానికి పసుపు, పిప్పళ్లు, వట్టివేర్లు, ఉక్కిసాయిలం, జామాయిల్ సీస, కుంకుళ్లు తదితర 20 రకాల ఆకులతో మరగబెట్టిన నీటిని పోత పోస్తున్నారు. నీటిలో ఈదించడం, వాకింగ్ చేయించడం వంటివి చేస్తారు. పుంజు బరిలో దిగినప్పుడు ఆవేశ పడకుండా ఢీకొట్టేందుకు ఈత కొట్టిస్తామని యజమానులు చెబుతున్నారు. జిల్లాలో ఏటా సంక్రాంతికి పందెం పుంజుల అమ్మకాలపై సుమారు రూ.10 కోట్లకు పైగా వ్యాపారం జరుగుతుంది. పుంజు ధర సుమారు రూ.15 వేల నుంచి సుమారు రూ.లక్ష వరకు ఉంటుంది. నెమలి, కాకి నెమలి, పచ్చకాకి, సేతువ, పర్ల, డేగ, నెమలి డేగ, రసంగి, మైలా, ఫింగలా, పెట్టమర్రు తదితర రకాల పుంజులు ఉన్నాయి. గత మూడేళ్లుగా పెరూవియన్ జాతిని అభివృద్ధి చేస్తున్నారు. పెరూ దేశానికి చెందిన ఈ జాతి పుంజులు అమిత వేగంతో దెబ్బలాడతాయి. అవి చిన్నగా ఉండటం వల్ల స్వదేశీ కోళ్లతో సంకరం చేసి, వాటి ద్వారా వచ్చిన సెకండ్, థర్డ్ జనరేషన్ బ్రీడ్‌లను ప్రస్తుతం పందాలకు సిద్ధం చేస్తున్నారు. బలం కోసం బాదం, పిస్తా, డ్రైఫ్రూట్ లడ్డూ, మటన్ కైమా, కోడిగుడ్లు పెడుతున్నారు. ఆహారంగా సోళ్లు, గంట్లు, మెరికలు అందిస్తున్నారు. పుంజును తరచూ పశువైద్యులకు చూపించి వారి సలహాల మేరకు విటమిన్ మాత్రలు అందిస్తారు. పుంజు సామర్థ్యం తెలుసుకునేందుకు తరుచూ ట్రయల్ పందాలు వేస్తారు. పుంజులపై భారీగా పెట్టుబడులు పెట్టి సంక్రాంతి పండుగకు రాబట్టుకోవాలని కొందరు, ప్రతిష్ట కోసం మరికొందరు శ్రమిస్తున్నారు. పందానికి పుంజును సిద్ధం చేసేందుకు సుమారు ఏడాది పాటు పెంచుతారు. ఒక్కొక్క పుంజుపై రూ.10 వేల నుంచి రూ.30 వేలు ఖర్చు చేస్తున్నారు. ముందుగా పుంజుల పెంపకం కోసం స్థలం లీజుకు తీసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ఒక్కో శిబిరంలో 20 నుంచి 200 పుంజుల వరకు పెంచుతారు. వారి స్థాయిని బట్టి పుంజుల పెంపకం కోసం ఏడాదికి రూ.6 లక్షల నుంచి రూ.కోటి వరకూ ఖర్చు చేస్తున్నారు.

### సత్యదేవునికి తయారు చేయించే వజ్రకిరీటం నమూనా

కాకినాడ,జనవరి 3, (న్యూస్ పల్స్)అన్నవరంలోని శ్రీ సత్యదేవుడు త్వరలో వజ్రకిరీటంతో భక్తులకు దర్శనమివ్వనున్నాడు. పెద్దాపురంలోని శ్రీలలితా రైస్ ఇండస్ట్రీ డైరెక్టర్లలో ఒకరైన మట్టే సత్యప్రసాద్ రూ. 1.5 కోట్లతో వజ్రకిరీటం చేయించి అందజేసేందుకు ముందుకువచ్చారు. దేవస్థానం చైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావు ఈ విషయాన్ని తెలిపారు.సత్యప్రసాద్ దంపతులు ఇప్పటికే రూ. 5.5 కోట్లతో స్వామివారి ప్రసాద భవనాన్ని, రూ. 35 లక్షలతో సహస్రదీపాలంకార సేవకు మండపాన్ని నిర్మించారు. స్వామివారి పంచహారతుల సేవకు వెండి దీపాలను అందజేశారు. స్వామివారి నిత్య కల్యాణమండపాన్ని ఏసీ చేయించడంతో బాటు స్వామివారికి నిత్యం నివేదనకు బియ్యాన్ని అందజేస్తున్నారని ఈవో తెలిపారు. వజ్రకిరీటం చేయించే అవకాశం కలగడం తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని సత్యప్రసాద్ తెలిపారు.

## రఘురామ బాటలో మరో రాముడు

నెల్లూరు, జనవరి 3, (న్యూస్ పల్స్)ఏపీలో అధికార వైసీపీపై ప్రతిపక్షాలు ఏ స్థాయిలో విమర్శలు చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రతిపక్ష టీడీపీ ఎప్పుడు ఏదొక అంశంపై విమర్శలు చేస్తూనే ఉంటుంది. టీడీపీనే కాదు జనసేన, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు సైతం జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా బీజేపీ సైతం జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మొదలుపెట్టిన విషయం తెలిసిందే.అయితే ప్రతిపక్షాలే కాదు?వైసీపీ నుంచి గెలిచిన ఎంపీ రఘురామకృష్ణంరాజు సైతం?తమ సొంత పార్టీపై ఎలాంటి విమర్శలు చేస్తున్నారో అందరికీ తెలిసిందే. గత రెండేళ్లుగా ఢిల్లీలో ఉంటూ రచ్చబండ పేరిట..రఘురామ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇలా రెబల్‌గా మారిన రఘురామపై వైసీపీ కూడా ఎదురుదాడి చేస్తుంది. ఆయనకు చెక్ పెట్టాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. కానీ చెక్ పెట్టడం సాధ్యం కావడం లేదు. మధ్యలో ఒకసారి అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టడానికి ట్రై చేశారుగానీ?పెద్దగా అది కూడా వర్కౌట్ కాలేదు. ఇప్పటికీ రఘురామ, వైసీపీపై విరుచుకుపడుతూనే ఉన్నారు.రఘురామతోనే వైసీపీకి తలనొప్పి ఉంది అనుకుంటే ఇప్పుడు సీనియర్ ఎమ్మెల్యే ఆనం రామ్ నారాయణరెడ్డితో మరొక ఇబ్బంది వచ్చింది. మొదట్లోనే ఆనం?ప్రభుత్వంలో ఉన్న లోపాలని ఎత్తి చూపారు. మొదట్లో అధికారులు సరిగగా పనిచేయడం లేదని, అలాగే మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌పైన బహిరంగంగానే విమర్శలు చేశారు. తాజాగా పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే రాష్ట్రంలో నక్సలిజం, టెర్రరిజం తగ్గుముఖం పట్టిందని, అయితే లోకల్ మాఫియా పేట్రేగిపోతోందని, లోకల్ మాఫియాతో కొందరు పోలీసులు చేతులు కలిపారంటూ పోలీస్ శాఖపై ఫైర్ అయ్యారు.ప్రజల్లో నమ్మకం భరోసా కల్పించాల్సిన పోలీసులే ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో రోజురోజుకూ సన్నగిల్లుతోందని అన్నారు. ఇలా ఆనం డైరక్ట్‌గా కామెంట్ చేయడంపై వైసీపీ పెద్దలఏమన్నా చర్యలు తీసుకుంటారా? లేక ఆయన్ని కూడా పార్టీ నుంచి సైడ్ చేసే కార్యక్రమం చేస్తారో చూడాలి. ఇప్పటికే ఆనంని సైడ్ చేసే కార్యక్రమం జరుగుతుందని తెలుస్తోంది. కొందరు వైసీపీ పెద్దలు వెంకటగిరిలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కుమారుడు రామ్ కుమార్ రెడ్డిని ప్రోత్సహిస్తున్నారు. ఆనంని సైడ్ చేయడానికే ఇదంతా చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరి వైసీపీలో ఆనం భవిష్యత్ ఎలా ఉంటుందో చూడాలి.

## ఎందుకు కమలం డైవర్షన్




విజయవాడ, జనవరి 3, (న్యూస్ పల్స్)ఏపీలో బీజేపీ పూర్తిగా తన వర్షన్ మార్చేసింది. ఇంతకాలం జగన్ ప్రభుత్వంపై దూకుడుగా వెళ్లని బీజేపీ నేతలు సడన్‌గా స్వరం మార్చారు. జగన్ ప్రభుత్వంపై విమర్శల బాణాలు ఎక్కిపెట్టారు. ఇక జగన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా ప్రజాగ్రహ సభ పేరిట సభ పెట్టి జగన్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. అయితే ఇంతవరకు ఏపీ బీజేపీ నేతలు అంతగా వైసీపీపై విమర్శలు చేసిన సందర్భాలు తక్కువ ఉన్నాయి. ఏదో కొద్దిమంది నేతలు మినహా, మిగిలిన నేతలు జగన్ ప్రభుత్వాన్ని ఏనాడూ విమర్శించలేదు.రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సైతం జగన్‌పై డైరక్ట్‌గా విమర్శలు చేయలేదు. కానీ ఇప్పుడు సోము కూడా దూకుడు పెంచారు. తాజా సభలో ఆయన కూడా జగన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వమే పచ్చిసారా కాస్తూ.. రూ. 3రూపాయల మద్యాన్ని రూ. 25 రూపాయలకు కొని రూ. 250కి విక్రయిస్తున్నారని, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ పేరుతో చెత్త బ్రాండ్లను తీసుకొచ్చి అమ్మేస్తున్నారన్నారు. బీజేపీకి ఓటు వేస్తే రూ.70 చీప్ లిక్కర్ ఇస్తామని, ఆదాయం బాగుంటే రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చారు.అటు కేంద్ర నేత ప్రకాశ్ జవడేకర్ సైతం జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో బెయిల్ మీద చాలామంది నేతలు తిరుగుతున్నారని, వారు త్వరలోనే జైలుకు వెళ్ళడం ఖాయమని మాట్లాడారు. ఇక మిగిలిన నేతలు కూడా జగన్‌పై ఫైర్ అయ్యారు. అయితే బీజేపీ నేతలు విమర్శలు చూస్తుంటే?జగన్‌పై మరింత దూకుడుగా ముందుకెళ్లెలా ఉన్నారు. జైలు, బెయిల్ అని మాటలు బట్టి చూస్తే ఎక్కడో తేడా కొడుతుంది. ఇంకా జగన్‌ని ఇరుకున పెట్టడానికి బీజేపీ సిద్ధమైందా? అనే డౌట్ వస్తుంది. రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంకా ఇరుకున పెట్టడానికి ట్రై చేస్తారేమో చూడాలి.

## 2023 లోనే ఏపీ ఎన్నికలా...

ఒంగోలు, జనవరి 3, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ హాట్ హాట్ గానే ఉంటాయి. ముందస్తు ఎన్నికలంటూ మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. తెలంగాణ ఎన్నికలతో పాటే జగన్ ఎన్నికలకు వెళతారని ప్రచారం జరుగుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు సయితం తాము ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమేనని ప్రకటించారు. ముందస్తు ఎన్నికలు ఎందుకు జరుగుతాయి? జగన్ కు తెలంగాణ ఎన్నికలతో పాటు వెళ్లాల్సిన అవసరం ఏంటి? అన్నది హాట్ టాపిక్ గా మారింది. నిజానికి జగన్ మరింత బలపడాలంటే 2024లోనే ఎన్నికలకు వెళ్లాలి. మోదీ ఇమేజ్ పెద్దగా లేదు. అందుకే పార్లమెంటు ఎన్నికలతో పాటు వెళ్లినా జగన్ కు కలిగే నష్టం ఉండదు. పైగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన జగన్ అభివృద్ధిపై ఈ రెండేళ్లు దృష్టి పెట్టాల్సి ఉంది. ఇక మూడు రాజధానుల అంశంపై కూడా స్పష్టత తీసుకురావాలంటే జగన్ కు ఏడాది సమయం సరిపోదు. న్యాయస్థానంలో నలుగుతుంది కాబట్టి ఎప్పుడు అవుతుందో చెప్పలేం. మూడు రాజధానులపై స్పష్టత ఇవ్వకుండా జగన్ ఎన్నికలకు వెళ్లలేని పరిస్థితి. ఐదేళ్ల పాటు ఏం చేశావన్న ప్రశ్నకు జవాబు చెప్పాల్సి ఉంటుంది. అందుకే జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఎట్టి పరిస్థితుల్లో ఉండవు. పార్లమెంటు ఎన్నికలతో వెళితేనే జగన్ కు ఒకరకంగా లాభం. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసినా 2024 ఎన్నికలయితేనే సేఫ్ అన్నది విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. కానీ చంద్రబాబు, విపక్షాలు జగన్ ముందస్తు ఎన్నికలకు వెళతాయని అంచనా వేస్తున్నారు. జగన్ కేసుల్లో తీర్పు త్వరగా వచ్చేస్తుందని, అందుకే త్వరగా జగన్ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా వైఎస్ షర్మిల చికాకు కూడా ఉండదని భావిస్తున్నారట.

# వైస్ చైర్మన్ ఎన్నికలు

కర్నూలు, జనవరి 4, (న్యూస్ పల్స్)మండల ప్రజా పరిషత్తులకు రెండో ఉపాధ్యక్ష పదవిని ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని అన్ని మండల ప్రజా పరిషత్తుల్లో రెండో ఉపాధ్య పదవికి జనవరి నాలుగో తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టం - 1994లో ప్రభుత్వం సవరణలు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది జిఓ 91ని జారీ చేశారు. సవరణ ఉత్తర్వుల మేరకు రెండో ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఇసి) కమిషనరు నీలం సహాని మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లోనూ రెండేసి వైస్ చైర్మన్ పోస్టులు ఉన్నాయి. ఆ మాదిరిగానే మండలాల్లోనూ ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేసింది. రెండో వైస్ ఎంపిపి ఎన్నిక కోసం ఎస్ఇసి షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. రెండో వైస్ ఎంపిపితోపాటు ఖాళీగా ఉన్న అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఈ నెల 31లోగా నోటిఫికేషన్ జారీ చేస్తారు. జనవరి 4న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, అందులో రెండో వైస్ ఎంపిపి ఎన్నిక నిర్వహిస్తారు. ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఆ రోజు ఎన్నిక జరగకపోతే ఐదో తేదీన ఎన్నిక నిర్వహించాలని ఎస్ఇసి స్పష్టం చేసింది. రెండోసారి కూడా ఎన్నిక వాయిదా పడితే ఎస్ఇసికి తెలియజేయాల్సి ఉంది. రాష్ట్రంలో గుంటూరు జిల్లా దుగ్గిరాల మండల పరిషత్తుకు మినహా మిగిలిన అన్ని మండలాల్లో రెండో వైస్ ఎంపిపి ఎన్నిక జరగనుంది. గుంటూరు జిల్లా నరసరావుపేట, కడప జిల్లా సిద్ధోట్ మండలాల్లో రెండు వైస్ ఎంపిపిలకు ఎన్నికలు జరగనున్నాయి. చిత్తూరు జిల్లా రామకుప్ప, గుర్రంకొండ మండల ప్రజా పరిషత్తుల్లో రెండో వైస్ ఎంపిపితోపాటు ఖాళీగా ఉన్న ఎంపిపి పదవులకూ ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల ఖాళీ అయిన కర్నూలు జిల్లా పరిషత్తు చైర్మన్ పదవికి కూడా జనవరి 4న ఎన్నిక నిర్వహించేందుకు ఎస్ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. జడ్‌పి చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. 4న ఉదయం 11 గంటలకు జడ్‌పి ప్రత్యేక సమావేశం నిర్వహించి చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారు. ఒకవేళ ఆ రోజు ఎన్నిక జరగకపోతే 5న నిర్వహించాల్సి ఉంది.

# ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం

గుంటూరు జనవరి 4, (న్యూస్ పల్స్) టీడీపీ వ్యవస్థపాకులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు ఓ వ్యక్తి యత్నించిన ఘటన గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని దుర్గిలో కల కలం రేపింది.దుర్గి గ్రామా నికి చెందిన శెట్టిపల్లి కోటేశ్వ రరావు గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహా న్ని సుత్తితో పగలగొట్టేందుకు ప్రయత్నించాడు. స్థానికులు గమనించే సరికే విగ్రహం స్వల్పంగా పగిలింది. సమాచారమందుకున్న దుర్గి ఎస్.ఐ పాల్ రవీందర్ ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కోటేశ్వరరావు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యలమంద కుమారుడిగా పోలీసులు గుర్తించా రు. విగ్రహం ధ్వంసం చేసేందుకు యత్నించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దాడి ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నిందితుడ్ని వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు నిందితుడ్ని అరెస్టు చేశారు. కోటేశ్వరరావుపై పోలీసు లు కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలు ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం దారుణ మన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల అందోళన

విశాఖపట్నం జనవరి 4, (న్యూస్ పల్స్) మధ్యాహ్న బోజన పధకం అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం అవలంబిస్తోందని యూనియన్ రాష్ట్ర అద్యక్షురాలు వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కారించాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానికి బిల్లులు చెల్లిండంలేదని, బడ్జెట్ కేటాయింపు జరగలేదని తెలిపారు. డబ్బులు ఇవ్వకుండా నాణ్యమైన బోజనం ఎలా పెట్టగలం అని ప్రశ్నించారు. చెకింగ్ ల పేరుతో స్కూల్ చైర్మన్ లు, వెలుగు ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు తీవ్ర మనో వేదన కు గురి చేస్తున్నారన్నారు. గత ఎన్నో సంవత్సరాలు గా ఇదే వృత్తి ని జీవనోపాధి గా చేసుకుని బ్రతుకు తున్న తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ముస్లీంల అందోళన

కర్నూలు జనవరి 4, (న్యూస్ పల్స్) కర్నూలు జిల్లా నంద్యాల మదరస్సా పై వైసీపీ నీచ రాజకీయం చేసిందంటూ మండిపడ్డ ముస్లిం మైనార్టీ నాయకులు గత 2007 సంవత్సరం ఉంది ముస్థక్ మౌలానా తన సొంత డబ్బుతో పిల్లలకు మదరస్సా ఏర్పాటు చేసి ఇ ఎంతో మందికి ఖురాన్ నేర్పించడం జరిగింది అయితే గతంలో అబ్దుల్ కలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మౌలానా గట్టిగ వైసీపీ ప్రభుత్వంపై పోరాటం జరిగింది అయితే దీన్ని గమనించిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర మైనార్టీ సంఘం లో పదవి ఇవ్వడం జరిగింది. దాన్ని మనసులో పెట్టుకుని వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కక్షపూరితంగా ఈ మదరస్సా ను సీజ్ చేయడం జరిగింది అంటూ ముస్లిం నాయకులు తెలిపారు.

# కోమురం భీం జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్య కలకలం

కుమ్రంభీంజనవరి 4, (న్యూస్ పల్స్) ఆసిఫాబాద్ కోమురం భీం జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్య కలకలం రేపింది. వాంకిడి మండలం రాంనగర్ కు చెందిన నౌగడే శ్రీకాంత్(22), గీత(19) అనే ప్రేమ జంట పెళ్ళికి పెద్దలు నిరాకరించారనే మనస్తాపంతో పత్తి చెనులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# టవర్ కు అబ్దుల్ కలాం పేరు పెట్టాలి

పెనుగంచిప్రోలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు సోమవారం నాడు పెనుగ్రంచిప్రోలు లోని తిరుపతమ్మవారిని దర్శించకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. బిజెపి ఈరాష్ట్రం లో అధికారంలోకి రాగానే 12వేల కోట్ల తో రాజధాని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మంచి జరగాలని తిరుపతమ్మవారి ని వేడుకని ప్రత్యేక పూజలు నిర్వహించాం. రాష్ట్ర పాలకులు ప్రకటన లతో కాలం వెళ్ళదీస్తున్నారు. రాజధాని కట్టడం లో చంద్రబాబు వైఫల్యం, జగన్మోహన్ రెడ్డి అమరావతి వదిలి విశాఖ పారిపోతున్నాడు.

# 15 నుంచి 18 ఏళ్ళ వరకు ఉన్న యువత కి కోవిడ్ టీకా వారోత్సవాలు



కొవ్వూరు జనవరి 4, (న్యూస్ పల్స్) కొవ్వూరు డివిజన్ పరిధిలోని 27907 మంది 15-18 ఏళ్ళు ఉన్న స్కూల్, కాలేజీలకు వెళుతున్న విద్యార్థులను, 4802 స్కూల్ బయట ఉన్న పిల్లలను గుర్తించి కోవ్యాగ్జిన్ వ్యాక్సినేషన్ వేసే ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు తెలిపారు.సోమవారం ఉదయం ఆర్డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశాలు మేరకు కొవ్వూరు డివిజన్ పరిధిలో ఉన్న 15 నుంచి 18 ఏళ్ళ వరకు ఉన్న యువత కి కోవిడ్ టీకా కార్యక్రమం సోమవారం ఉదయం నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. 2022 ఫిబ్రవరి నాటికి 15 ఏళ్ళ వొచ్చే పిల్లలకు వ్యాక్సిన్ వెయ్యడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, టీకాలు వేయించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో కోవిడ్, ఒమిక్రాన్ కేసులు నమోదు అవుతున్నాయని, అత్యంత భద్రత తో కూడిన వ్యాక్సిన్ తమ పిల్లలకు వేయించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలో నూరుశాతం వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేసేందుకు తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, డాక్టర్లు, విద్యా శాఖ అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని ఆదేశించారు. స్కూలుకు వెళ్లే పిల్లలకు వారు చదువుకొనే పాఠశాల, కళాశాల వద్ద నే వ్యాక్సినేషన్ చెయ్యడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలు వారి పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం తెలియచేసి, ఆయా విద్యా సంస్థల వద్దనే విద్యార్థుల కు టీకాలు వెయ్యాల్సి ఉందన్నారు. స్కూలుకు వేళ్ళని పై వయస్సు కేటగిరీ లోని పిల్లలకు గ్రామ, వార్డు సచివాలయంలో నే టీకాలు వెయ్యడం జరుగుతుందని ఆర్డీవో మల్లిబాబు పేర్కొన్నారు. కొన్ని ప్రవేటు విద్యా సంస్థలు పిల్లలకు టీకాలు వేసేందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తమ దృష్టికి తెచ్చారన్నారు. 15 ఏళ్ళు నిండిన పిల్లల కు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించి సామాజిక తీసుకోవాలని కోరారు.. ప్రైవేటు విద్యా సంస్థలు వారి వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వల్ప సందేశం (గాఓూ లు) పంపాలని తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ పై ఎటువంటి సందేహం అక్కర్లేదని ఇప్పటికే కోట్లాది మంది వ్యాక్సిన్ వేసుకోవడం జరిగిందని, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. పిల్లలకు సకాలంలో వ్యాక్సిన్ వేయించడం ద్వారా సురక్షితులం అవుదామన్నారు. కోవిడ్, ఒమిక్రాన్ వ్యాప్తి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించడం, శానిటైజర్స్ వాడడం, భౌతిక దూరం పాటించాల్సి ఉందని ఆర్డీవో తెలిపారు.

# దుర్గి ఘటన దురదృష్టకరం

గుంటూరు జనవరి 4, (న్యూస్ పల్స్)దుర్గి ఘటనపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గిలో జరిగిన ఘటనను పూర్తిగా ఖండిస్తున్నాను. ఇది దురదృష్టకర సంఘటన. ఎన్టీ రామారావు గారు అంటే అందరికీ గౌరవమే. దివంగత మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, స్వర్గీయ ఎన్టీ రామారావులాంటి వారు రాష్ట్రాన్ని పరిపాలించిన గొప్ప వ్యక్తులు. వారి గౌరవార్థం విగ్రహాలను ప్రజలు పెట్టుకున్నారు. ఈ సంఘటనను టీడీపీ రాజకీయంగా వాడుకోవడానికి చూస్తుంది.. ఇది చాలా దురదృష్టకరం. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన మొదటి వ్యక్తి చంద్రబాబు. ఎన్టీఆర్ ను మానసికంగా కుంగదీసి ఆయన చావుకు కారణమైన చంద్రబాబు, టీడీపీ నాయకులు ఈ చిన్న సంఘటనను రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. ఈ ఘటనకు, వైయస్ఆర్ సీపీకి ఎలాంటి సంబంధం లేదు.. ఇది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన. ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న వ్యక్తిని, 15 ఏళ్ళు నియోజకవర్గాన్ని వదిలేసి వెళ్ళిపోయిన వ్యక్తిని మాచర్ల నియోజకవర్గానికి కొత్త ఇన్ ఛార్జ్ గా తీసుకువచ్చారు. ఆయనకున్న ఫ్యాక్షన్ నేపథ్యంతో భయభ్రాంతులకు గురిచేసి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేయాలని చేస్తున్నారు. టీడీపీ. ఆ పార్టీ నాయకులు చేసే దుష్ప్రచారం.. ప్రజలు ఎవరూ నమ్మవద్దు. ఇలాంటి ఘటనలను వైయస్ఆర్ సీపీ ఖండిస్తుంది. ఇలాంటివారిని ప్రోత్సహించే పరిస్థితి లేదు. ఈ సంఘటన జరిగిన వెంటనే ఆతని తండ్రే అతన్ని పోలీసులకు అప్పగించిన పరిస్థితి. -పోలీసులు కూడా తక్షణమే కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనను టీడీపీ రాజకీయంగా వాడుకోవడం, రాష్ట్రవ్యాప్తంగా ఏదో చేయాలనే ప్రయత్నాలు దురదృష్టకరం.. ప్రజలు అర్థం చేసుకోవాలి. పల్నాడు ప్రాంతంలో ఇలాంటి ఘటన జరిగినప్పుడు పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.. అలాగే నియోజకవర్గానికి కొత్తగా వచ్చి అలజడి సృష్టించి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేసేవారిపై కూడా పోలీసులు యాక్షన్ తీసుకోవాలని అయన అన్నారు.

# జగనన్న కల నెరవేరింది

## సర్పంచ్ సుజాత

పగిద్యాల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం పింఛన్ల పెంపు కార్యక్రమం జనవరి ఒకటవ తేదీన అన్న జగన్ మోహన్ రెడ్డి. నందికొట్కూరు వైసీపీ యువ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ దేశ్ వైయస్సార్ సిపి నాయకులు స్పోర్ట్స్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాతమ్మ సోమవారం నాడు లక్ష్మాపురం గ్రామం లో కొత్తగా మంజూరు అయిన పింఛన్లు మరియు పెంచినటువంటి 2,500 రూపాయల పింఛన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ దేశ్ స్పోర్ట్స్ చైర్మన్ వైసిపి యువ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహాయ సహకారాలతో వారి ప్రోద్బలంతో ఈరోజు లక్ష్మీపురం సర్పంచ్ గా నేను కొనసాగుతున్నానని సిరిగిరి సుజాత చెప్పుకొచ్చారు.. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. ఆదేశాల మేరకు లక్ష్మాపురం గ్రామ ప్రజల సంక్షేమం కోసం రాత్రి పగలు కష్టపడుతామని అర్హులు అయినటువంటి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే పలు సంక్షేమ పథకాలను వారికి అందే విధంగా అధికారుల సహాయ సహకారాలతో వారికి చేరే విధంగా గా కృషి చేస్తామని సర్పంచ్ సుజాత తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయలు సురేష్ రెడ్డి. వెంకట్. మహమ్మద్ భాష. అధికారులు పంచాయతీ సెక్రటరీ సమత యశోదర. వెల్ఫేర్ అసిస్టెంట్ యుగంధర్. మహిళా పోలీస్ మల్లమ్మ. డిజిటల్ అసిస్టెంట్ దివ్య. ఇంజనీరింగ్ అసిస్టెంట్ విష్ణు. సర్వేయర్ కృష్ణ. విద్యా కమిటీ చైర్మన్ బాబు. గ్రామ పెద్దలు ఎస్ ప్రతాప్. కే దేవేంద్ర. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డైనమిక్ చార్జీలతో 522 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, జనవరి 3, (న్యూస్ పల్స్) 2020-21లో రైల్వేలు తత్కాల్ టిక్కెట్ ఛార్జీల ద్వారా రూ. 403 కోట్లు, ప్రీమియం తత్కాల్ టిక్కెట్‌ల ద్వారా రూ. 119 కోట్లు, 'డైనమిక్' ఛార్జీల ద్వారా రూ. 511 కోట్లు ఆర్జించాయి. అయితే కరోనా మహమ్మారి కారణంగా రైల్వే సేవలు చాలా వరకు నిలిపివేయబడ్డాయి. ఈ వివరాలను సమాచార హక్కు (ఆర్‌టీఐ) ప్రత్యుత్తరం ద్వారా ఈ సమాచారం అందింది. డిమాండ్‌కు అనుగుణంగా ఛార్జీలను నిర్ణయించే విధానాన్ని రైల్వేలో 'డైనమిక్' ఫేర్ సిస్టమ్ అంటారు. రాజధాని, శతాబ్ది, దురంతో రైళ్లలో ఈ ఛార్జీల విధానం వర్తిస్తుంది. ఈ మూడు వర్గాల ప్రయాణికులు సాధారణంగా చివరి నిమిషంలో ప్రీమియం ఛార్జీలు చెల్లించి ఈ సేవలను పొందుతుంటారు ప్రయాణికులు. మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ అనే వ్యక్తి ఆర్‌టిఐకి సమాధానంగా ఆర్థిక సంవత్సరంలో 'డైనమిక్' ఛార్జీల ద్వారా రూ. 240 కోట్లు, తత్కాల్ టిక్కెట్‌ల ద్వారా రూ. 353 కోట్లు, ప్రీమియం తత్కాల్ ఛార్జీల ద్వారా రూ. 89 కోట్లు వసూలు చేసినట్లు రైల్వే తెలిపింది. అలాగే 2019-20 ఆర్థిక సంవత్సరంలో కూడా చాలాని ఆర్జించింది రైల్వే. రైల్వే 'డైనమిక్' ఛార్జీల ద్వారా రూ. 1,313 కోట్లు, తత్కాల్ టిక్కెట్ల ద్వారా రూ. 1,669 కోట్లు మరియు ప్రీమియం తత్కాల్ టిక్కెట్ల ద్వారా రూ. 603 కోట్లు వచ్చాయి. ఆ సమయంలో కరోనా గానీ, ఇతర ఇబ్బందేమి లేని కారణంగా ఆదాయం బాగానే వచ్చింది.స్క్రాప్ విక్రయించడం ద్వారా రూ.402.5 కోట్లు సంపాదించారు. ఉత్తర రైల్వే రూ. 402.51 కోట్లను ఆర్జించి, స్క్రాప్ విక్రయాల్లో రికార్డు సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆర్జించిన రూ.208.12 కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది 93.40 శాతం ఎక్కువ. ఈ విధంగా, సెప్టెంబర్ 2021లో రూ.200 కోట్లు,

అక్టోబర్ 2021లో రూ.300 కోట్లు మరియు డిసెంబర్ 2021లో రూ.400 కోట్ల స్క్రాప్ విక్రయాలు చేసింది రైల్వే శాఖ. అన్ని రైల్వే జోనల్ ఉత్పత్తి యూనిట్లలో ఉత్తర రైల్వే అగ్రస్థానంలో ఉంది.నవంబర్ 2021లో రైల్వే బోర్డు ఇచ్చిన రూ. 370 కోట్ల స్క్రాప్ అమ్మకాల లక్ష్యాన్ని ఉత్తర రైల్వే కూడా సాధించింది. ఇతర జోనల్ రైల్వేలు మరియు ఉత్పత్తి యూనిట్లతో పోలిస్తే ఉత్తర రైల్వే ముందంజలో ఉంది. ఉత్తర రైల్వేలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన స్క్రాప్, పిఎస్‌సి స్లీపర్‌లను విక్రయించారు. తద్వారా ఆదాయాన్ని పొందడంతోపాటు రైలు సేవలను ఉపయోగించుకునేందుకు స్థలం కూడా ఖాళీ అయ్యింది.

# రంగంలోకి గజ ఈతగాళ్లు, హెలికాప్టర్లు

విశాఖపట్నం విశాఖ ఆర్కే బీచ్ లో గల్లంతైన హైదరాబాద్ యువకుల కోసం రెండో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సముద్రంలో గల్లంతైన ఇద్దరు యువకుల కోసం కోస్ట్ గార్డ్ హెలికాప్టర్ రంగంలోకి దిగింది. విశాఖ కోస్టల్ బ్యాటరీ నుంచి తెన్నేటి పార్క్ వరకు ఉన్న తీరం వెంబడి సోమవారం నాడు గాలింపు చేపట్టారు. మరో వైపు ఆర్కే బీచ్ వద్ద గజ ఈతగాళ్లు సముద్రంలో గాలిస్తున్నారు. హైదరాబాద్ రసూల్ పురా ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది యువకులు నూతన సంవత్సర వేడుకల నిమిత్తం విశాఖకు వెళ్లారు. ఈక్రమంలో ఆదివారం ఆర్కే బీచ్ వద్దకు వెళ్లిన ముగ్గురు యువకులు అలల ఉధృతికి సముద్రంలో గల్లంతయ్యారు. ఈఘటనలో సీ.హెచ్ శివ అనే యువకుడు మృతి చెందగా.. గల్లంతైన ఇద్దరు యువకులు కే.శివకుమార్, మహమ్మద్ అజీజ్ ల కోసం ఉదయం నుంచి గాలింపు చేపట్టారు. మృతి చెందిన వారిలో ఓ యువతి ఉంది. రెండు వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చిన వీరి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు హైదరాబాద్ బేగంపేటకు చెందిన బ్యాంకు ఉద్యోగి శివకుమార్ , డిగ్రీ విద్యార్థులు కోట శివ , ఎండీ అజీష్ సహా ఎనిమిది మంది స్నేహితులు గత నెల 30న విశాఖ వచ్చారు. వీరు ఆదివారం తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆర్.కె.బీచ్లో స్నానాలకు దిగారు. ఇంతలో పెద్ద కెరటం రావడంతో బ్యాంక్ ఉద్యోగి శివ కుమార్, శివ, అజీష్ గల్లంతయ్యారు. మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు. కొంతసేపటికి శివకుమార్ మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. కోట శివ, అజిష్ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులు కోస్టుగార్డు, నేవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. శివకుమార్ మృతదేహం వద్ద సహచరులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఒడిశాలోని కటక్కు చెందిన ముగ్గురు యువకులు, ఇద్దరు యువతులు ఆదివారం మధ్యాహ్నం ఆర్.కె.బీచ్లోని పాండురంగాపురం వద్ద స్నానాలకు దిగారు. వీరిలో సుమిత్ర త్రిపాఠి సముద్రంలో కొట్టుకుపోవడంతో కమ్యూనిటీ గార్డులు రక్షించారు. కొన ఊపిరితో ఉన్న ఆమెను కేజీహెచ్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మిగిలిన నలుగురు సురక్షితంగా బయటపడ్డారు.

# స్కూలు పిల్లలకు వ్యాక్సినేషన్

గౌరవరం జనవరి 4, (న్యూస్ పల్స్) జగ్గయ్యపేట మండలం లోనిగౌరవరం గ్రామపంచాయతీలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాక్సినేషన్ ప్రారంభమైంది.సర్పంచ్ ముత్తవరపు పావని, విజయవాడ పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు ముత్తవరపు వెంకటేష్ కార్యదర్శి బి. జగ్గయ్య ఏఎన్ఎంలు, వాలంటీర్లు ఉన్నారు .కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రామములోని అందరికీ మొదటి, సెకండ్ డోసులు ఇవ్వడం జరిగిందని ఈరోజు నుంచి విద్యార్థిని విద్యార్థులకు 15-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వ్యాక్సిన్ ప్రక్రియ మొదలు పెట్టినట్టు వెంకటేష్ తెలిపారు. కావున అందరూ ఈ ఉపయోగించుకొని కరోనా మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

# కలెక్టర్ ను కలిసిన పూలే కాలనీ పరిరక్షణ -కార్యాచరణ కమిటీ

కాకినాడ జనవరి 4, (న్యూస్ పల్స్) పౌర,బి.సి,ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంఘాల రాజకీయ పార్టీల అఖిల పక్షం వేదిక సభ్యులు జిల్లా కలెక్టర్ ను సోమవారం స్పందన గ్రీవెన్స్ లో కలిశారు. పూలే కాలనీ-పరిరక్షణ కార్యాచరణ రీత్యా సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే వ్యవసాయ మంత్రి ముఖ్యమంత్రి లను స్వయంగా కలిసేందుకు 9మంది సభ్యుల జాయింట్ యాక్షన్ టీం ఏర్పడిం దని తొలుత గా కలెక్టర్ కు ప్రభుత్వ వినతిని అందజేశారు. గ్రీవెన్స్ వద్ద పాత్రికేయులతో వారు మాట్లాడారు. అఖిలపక్షం నిర్వాహ కుడు దూసర్లపూడి రమణరాజు, పూలే కాలనీ పరిరక్షణ కార్యాచరణ కమిటీ నాయకులు చొల్లంగి వేణు గోపాల్, జల్లూరి వెంక టేశ్వర్లు (జెవి), మాకిరెడ్డి ఉదయ భాస్కర్, పప్పు దుర్గా రమేష్, పిట్టా వర ప్రసాద్, రంభాల సతీష్, ఏనుగుపల్లి కృష్ణ హాసన్ హారీఫ్, షేక్ హుస్సేన్ మున్నగువారు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

శ్రీకాళహస్తి జనవరి 4, (న్యూస్ పల్స్)శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు నందు సుమారు 15 టన్నుల రేషన్ బియ్యంను తిరుపతి విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రహస్య సమాచారం మేరకు బొలెరో వాహనం లో నుండి 16 చక్రాల లారీ లోకి బియ్యంను లోడ్ చేస్తుండగా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లారీ బొలెరో వాహనం తో పాటు ఒకడ్రైవర్ ను మరియు ఒక కూలిని పట్టుకోవడం జరిగిందని, తమ ఉన్నతాధికారులు వచ్చిన అనంతరం దర్యాప్తు చేపట్టి పూర్తివివరాలు తెలియజేస్తామని విజిలెన్స్ సిఐ సాయి దీపక్ తెలిపారు.

# శ్రీశైలంలో సీడబ్ల్యూసీ పర్యటన

కర్నూలు జనవరి 4, (న్యూస్ పల్స్)కేంద్ర జల సంఘం( సీడబ్ల్యూసీ )అధికారుల బృందం రెండురోజుల పాటు కర్నూలు జిల్లా శ్రీశైలం లో పర్యటించనున్నారు ఈరోజు శ్రీశైలం కి చేరుకున్న సిడబ్ల్యూసి బృందం ముందుగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నారు .అనంతరం శ్రీశైలం డ్యామ్ రక్షణ భద్రతా చర్యలపై జన వరుల శాఖ అధికారులతో చర్చిస్తారు.అలాగే పలు అంశాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. సీడబ్ల్యూసీ ప్రతినిధి పాండ్యన్ నేతృత్వంలో రిటైర్డ్ ఇంజనీర్లు రామరాజు సత్యనారాయణ చంద్రశేఖర్ వారితో పర్యటిస్తారు. సిడబ్ల్యూసి బృందం కు కర్నూలు సిఈ మురళి నాథ్ రెడ్డి శ్రీశైలం డ్యామ్ యొక్క అంశాలను వివరించారు.

# సముద్రంలో కొనసాగుతున్న గాలింపు చర్యలు

విశాఖపట్నం జనవరి 4, (న్యూస్ పల్స్)విశాఖ ఆర్కే బీచ్ లో కొట్టుకు పోయిన మృత దేహాలు ను వెలికి తీసేందుకు చర్యలు చేపట్టారు. ఆదివారం విహారానికి వచ్చి నీటిలో చిక్కుకు పోయిన నలుగురు లో ఇద్దరి ఆచూకీ లభ్యం కాగా మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. హెలికాప్టర్ సహాయం తో ఈరోజు ఉదయం నుంచి గాలింపు చర్యలు ప్రారంభించారు. పోలీసులు, అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.మద్యాహ్నానికి వెలికి తీసే అవకాశం ఉంది అని భావిస్తున్నారు

# కులాల కుంపటిని రెచ్చగోడుతున్న వైకాపా

చిత్తూరు జనవరి 4, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో కులాల కుంపటి రెచ్చగొట్టి, కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకతను నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రశాంత్ కిషోర్ వ్యూహం లో లో భాగంగానే ఈ రోజు రాష్ట్రంలో అంబేద్కర్ మరియు ఎన్టీఆర్ విగ్రహాల పైన దాడి జరుగుతోందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. . ఉద్దేశపూర్వకంగానే విగ్రహాలపై దాడి జరపడం, పోటీ విగ్రహాలు పెట్టడం ప్రజల్లో ఆశాంతి నెలకొల్పడం, జరుగుతున్నది. ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బ తీయటం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యము. రాష్ట్ర అధికార యంత్రాంగం, పోలీసు యంత్రాంగం పూర్తిగా శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైంది. ప్రజలు అప్రమత్తమై ఇటువంటి కుట్రల నుండి బయట పడాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కుల రాజకీయాలు గమనించి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నామని అయన అన్నారు.

# వైరస్ ను అడ్డుకునే శక్తి వ్యాక్సినేషన్ లో ఉంటుంది

## ఎమ్మెల్యే య్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి జనవరి 4, (న్యూస్ పల్స్)శ్రీకాళహస్తి పట్టణం జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో 15 నుండి 18 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సినేషన్ డ్రైవ్ ను సోమవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ డ్రైవ్ను పిల్లలకు ఈరోజు ప్రారంభించామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు వారి ఆరోగ్యమే మన రాష్ట్రానికి రక్ష అన్నారు. కావున ప్రతి విద్యార్థి ముందుకు వచ్చి వ్యాక్సినేషన్ వేసుకోవాలని అన్నారు అలాగే ఈ రోజు మన జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు 355 మందికి అలాగే పట్టణంలో 5254 మంది విద్యార్థులకు మూడు రోజుల్లోగా వ్యాక్సినేషన్ పూర్తి చేయనున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఏ విధమైన భయం లేకుండా నెమ్మదిగా వచ్చి వ్యాక్సినేషన్ చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రక్రియ జరుగుతుందని తప్పకుండ మనందరం కూడా ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాక్సినేషన్ వేసుకుంటూ మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలన్నారు..

# స్పందన కు 12 వినతులు



నంద్యాల జనవరి 3, ( విభారె) సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.నంద్యాల జనవరి 3 ఉదయం న్యూస్ :-స్పందన కార్యక్రమానికి 12 వినతులు అందినాయి అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం లో స్పందన కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమం లో నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి హరినాథరావు . లతో కలసి కోవిడ్ నిబంధనలు పాటించుచు వినతిదారుల నుండి వినతులు స్వీకరించారు.అనంతరం సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కరోనా వైరస్ ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మాస్కులు ఖచ్చితంగా ధరించాలి అని ప్రజలకు సూచించారు. జనవరి 3 వ తేదీ నుంచి 5వ తేదీ వరకు 15 - 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు కోవాక్సిన్ తొలి డోసు వేస్తున్నారు.నంద్యాల రెవిన్యూ డివిజన్ లోని విద్యా సంస్థల్లో పదో తరగతి, ఇంటర్ తో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న వారంతా అధిక శాతం ఉన్నందున ఆయా విద్యా సంస్థల్లో వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు..ఈ విద్యార్థులందరూ జనవరి మూడవ తేదీ నుండి, వ్యాక్సిన్ వేయించేలా చూడాల్సిన బాధ్యత ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్‌ల దేనని ఆన్నారు . తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించేలా శ్రద్ధతీసుకోవాలన్నారు..విద్యాసంస్థల్లో వంద శాతం విద్యార్థులకు వ్యాక్సినేషన్ జరగాలని, ఏ ఒక్క విద్యార్థి వ్యాక్సిన్ వేసుకోకుండా మిగిలి పోకూడదని స్పష్టం చేశారు .కరోనా వైరస్ ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో కోవిడ్-19 నిబంధనలను ప్రజలంతా కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు..సామాజిక దూరం పాటించడంతో పాటు, తరచుగా చేతులను శుభ్రపరచుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో మాస్కు ధరించని వారికి రూ.100 జరిమానా . వాణిజ్య, వ్యాపార సంస్థలు, దుకాణాల్లో మాస్కులు ధరించని వారిని అనుమతించకూడదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణాలు, వాణిజ్య ప్రదేశాలకు రూ.10 వేల నుండి 25 వేల వరకు జరిమానా విధించాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో కోవిడ్ నిబంధనలు పాటించుతూ వినతిదారుల నుండి వినతులు స్వీకరించినామని అన్నారు. వినతి దారులకు ముఖ్యంగా తెలియజేయడమేమనగా మీ పరిధిలోని సచివాలయం నందు మరియు మండల తహశీల్దార్ వారి కార్యాలయం నందు కూడా వినతులు స్వీకరించబడతాయి అక్కడ పరిష్కారం దొరకనప్పుడు మాత్రమే డివిజన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం నకు రావాలన్నారు .. ఈరోజు జరిగిన కార్యక్రమానికి ఎక్కువ శాతం భూ తగాదాల గురించి. భూములను ఆన్లైన్లో నమోదు చేయించాలని. భూములను ఆక్రమించుకున్నారని అడంగల్ నందు భూముల వివరాలు నమోదు చేయాలని పంటపొలాలకు రస్తా ఇప్పించాలని . నేను వృద్ధురాలిని నాకు పింఛన్ నిలుపుదల చేశారని .తదితర వినతులు అందినాయి అన్నారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రమాని కి 12 వినతులు అందినాయని సబ్ కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో . సబ్ కలెక్టర్ కార్యాలయం ఏ ఎస్ ఓ . ఆచారి .డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము సిబ్బంది. సి డి పి ఓ. చంద్రకళ. డి ఆర్ డి ఎ అసిస్టెంట్ మేనేజర్ బాబురావు. విస్తరణ అధికారిణి. కె .సుజాతమ్మ ఆర్డబ్ల్యూఎస్. బి నబిరసూల్. ఎస్ ఆర్ బి సి .జ్యోతి . లైబ్రేరియన్ బషీర్ అహ్మద్ .తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**జనవరి 3 వ తేదీ నుంచి 5వ తేదీ వరకు 15 - 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు కోవాక్సిన్ తొలి డోసు**

**కరోనా వైరస్ ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మాస్కులు ఖచ్చితంగా ధరించాలి**

## బ్రిడ్జి పనులను త్వరితగతిన ప్రారంభించాలి...

### నియోజకవర్గ ఇన్చార్జ్ కేఈ శ్యాంబాబు

తుగ్గలి: జనవరి 3, ( విభారె) మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు బొందిమడుగుల-మరేళ్ళ బ్రిడ్జ్ పూర్తిగా ధ్వంసమైంది. సోమవారం రోజున తుగ్గలి మండలం పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలోని ధ్వంసమైన బ్రిడ్జి ను పత్తికొండ ఇంఛార్జి శ్యామ్ బాబు,సర్పంచ్ చౌదప్ప లు పరిశీలించారు.అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని ఆయన తెలియజేశారు.త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, వెంకటపతి,ప్రతాప్ యాదవ్,రాజు మోహన్, మాభూ,ఉషేన్,వలి,నాగేష్, సుధాకర్ తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని తొలగించిన మున్సిపల్ అధికారులు



నంద్యాల జనవరి 3, ( విభారె) :- నంద్యాల పట్టణంలోని పొన్నా పురం కాలనీ సమీపంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన మున్సిపల్ అధికారులు.సోమవారం ఉదయం నాలుగు గంటలకు కు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తీసుకెళ్లిన మున్సిపల్ అధికారులు.మండిపడుతున్న స్థానికులు అధికారులు ఇంత దారుణానికి పాల్పడినందుకు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ స్థలానికి ఎలాంటి అనుమతులు లేవు అంటున్న మున్సిపల్ అధికారులు. ఈ స్థలం మున్సిపాలిటీ ది అంటున్న మున్సిపల్ అధికారులు.విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తుండగా టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి చూసి వెళ్లారు పొన్నా పురం సమీపంలోని హౌసింగ్ బోర్డ్ శ్రీ అభయాంజనేయ స్వామిసమీపంలోని 1:60 సెంట్ల ఖాళీ స్థలంలోగతంలో మున్సిపల్ అధికారులు ఆ స్థలాన్ని దంపుయాడ్ కోసం వినియోగించుకోవాలని చూస్తుండగా స్థానికులు అడ్డుకున్న విషయం ఇదివరకే తెలిసినది. అయితే మున్సిపల్ అధికారులు అక్కడ దంపు యార్డ్ నిర్మాణం కోసం పనులు చేస్తుండగా అక్కడ స్వయంభు ఆంజనేయ స్వామి విగ్రహం వెలిసినది కాబట్టి స్థానికులు ఆ విగ్రహానికి గత మూడు రోజుల నుంచి ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. అయితేసోమవారం ఉదయం నాలుగు గంటల సమయంలో మున్సిపల్ అధికారులు విగ్రహాన్ని తొలగించి ట్రాక్టర్లో తీసుకోవడం చాలా బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలందరి క్షేమం కోసమే సంక్షేమ పథకాలు



నందవరం జనవరి 3, ( విభారె) జగనన్న పింఛన్ కానుక పెంచిన 2500 అను ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, తనయుడు జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నందవరం మండల పరిధిలో పంచాయతీ ఆవరణంలో లో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులక పెంచిన పింఛన్లు అందజేశారు అలాగే నూతనంగా మండల పరిధిలో 26 మందికి పింఛన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను దశలవారీగా పెంచడం జరుగుతుందని అన్నమాట ప్రకారం నూతన సంవత్సరం సందర్భంగా అవ్వ తాతలకు 2250 నుండి 2500 రూపాయలకు పెంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కొన్ని లక్షల మందికి సామాజిక భరోసా పెన్షన్లు, ప్రతి పేదవాడికి ఇంటి పట్టాలను అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరమని దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చరిత్రలో నిలిచిపోయే లోకొన్ని లక్షల మందికి సామాజిక భరోసా పెన్షన్లు, ప్రతి పేదవాడికి ఇంటి పట్టాలను అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరమని దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దని సూచించారు.పింఛన్లు అందజేయడం జరుగుతుందని అలాగే ఎంత మందికి సంతోషాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నందవరం మండలంలో ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో లో కనకవీడు లక్ష్మీ కాంత్ రెడ్డి , ఎంపీపీ లక్ష్మీదేవమ్మ ,ఎంపీడీఓ ఫజల్ బాషా , తహశీల్దార్ సతీష్ కుమార్ ,శివప్ప గౌడ్ , పెట శ్రీనివాస రెడ్డి , ముగతి సర్పంచ్ విరుపక్షి రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, తోట సావిత్రమ్మ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపురం శ్రీశ్రీశ్రీ ఓంశక్తి అమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి అదనపు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి

తిరుపతి జనవరి 3, ( విభారె) "టిటిడి అదనపు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి సోమవారం తమిళనాడులోని వేలూరు సమీపంలో గల శ్రీపురం బంగారు ఆలయంలోని శ్రీ ఓం శక్తి అమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు.శ్రీ నారాయణి ఛారిటబుల్ ట్రస్ట్, గోల్డెన్ టెంపుల్‌కు చెందిన శ్రీశ్రీశ్రీ ఓం శక్తి అమ్మ 46వ జయంతి సందర్భంగా టిటిడి తరఫున శ్రీవారి తీర్థ ప్రసాదాలు, పట్టువస్త్రాలను అదనపు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా టిటిడి వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీ సురేష్ పాల్గొన్నారు.

# తెలుగు తమిళ హీరో స్ట్రైయిట్ మూవీ




మన వాళ్లు బహు భాషా చిత్రాలు చేస్తూ పాన్ ఇండియా స్థాయిలో పేరు తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. పేరుతో పాటు మార్కెట్ ని కూడా విస్తృతం చేసుకుంటూ దేశ వ్యాప్తంగా తమ మార్కెట్ ని పెంచుకుంటున్నారు. ఇదే ఫార్ములాని ఇప్పుడు తమిళ హీరోలు కూడా పాటిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అయితే మన వాళ్లకు భిన్నంగా తమిళ హీరోలు అడుగులు వేస్తుండటం గమనార్హం. తమళ హీరో ధనుష్ ఒకే సారి తెలుగు తమిళ భాషల్లో ద్విభాషా చిత్రంగా 'సార్' మూవీ చేస్తున్న విషయం తెలిసిందే.తెలుగులో ధనుస్ చేస్తున్న తొలి స్ట్రైయిట్ ఫిల్మ్ ఇది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితారా ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ వైఫ్ సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ మూవీ ని మేకర్స్ అధికారికంగా ప్రకటించి సర్ప్రైజ్ చేశారు. ఇదిలా వుంటే ధనుష్ తరహాలోనే మరో తమిళ హీరో తెలుగు మార్కెట్ పై కన్నేశాడు. అతడే శివ కార్తికేయన్. విభిన్నమైన సినిమాలతో హీరోగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న శివ కార్తికేయన్ తెలుగులో స్ట్రైయిట్ మూవీ చేయబోతున్నాడు.ఈ చిత్రాన్నిరీసెంట్ గా 'లవ్ స్టోరీ' మూవీని నిర్మించిన శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పీ అధినేతలు నారాయణ్ దాస్ కె నారంగ్ పుస్కూర్ రామ్మోహన్ రావు.. సురేష్ ప్రొడక్షన్స్ డి. సురేష్ బాబు శాంతి టాకీస్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఇందుకు సంబంధించిన అనౌన్స్ మెంట్ వీడియోని శనివారం న్యూ ఇయర్ సందర్భంగా విడుదల చుశారు. ఈ చిత్రానికి 'జాతిరత్నాలు' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్న దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వం వహించబోతున్నారు.శివ కార్తికేయన్ నటిస్తున్న 20వ చిత్రమిది. చూఐ20 అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ మూవీకి తమన్ సంగీతం అందించనున్నారు. అనౌన్స్మెంట్ వీడియోలో చూపించిన విజువల్స్ ని బట్టి పుదుచ్చేరి టు లండన్ నేపథ్యంలో ఈ సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుందని తెలుస్తోంది. ఇందులో నటించే హీరోయిన్ మిగతా కీలక నటీనటులు సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాల్ని మేకర్స్ త్వరలోనే ప్రకటించే అవకాశం వుంది.

# బన్నీతో ఆ డైలాగ్ చెప్పడానికి చెమటలు పట్టాయట!

సాధారణంగా సినిమాలలో కొత్తదనం కోసం ఏదైనా ఒక పాత్రకి ఏదో ఒక ప్రాంతానికి చెందిన యాస పెడుతూ ఉంటారు. ఈ మధ్య కాలంలో తెరపై తెలంగాణ యాస మాట్లాడే పాత్రలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'పుష్ప' సినిమాలో ప్రధానమైన పాత్రలన్నీ కూడా చిత్తూరు యాస మాట్లాడతాయి. కథ మొత్తం కూడా చిత్తూరు పరిసర ప్రాంతాల్లో జరుగుతుండటం వలన ఎక్కువ పాత్రలు ఆ యాసలోనే మాట్లాడతాయి. అదే ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచింది. ఈ సినిమాలోని ముఖ్యమైన పాత్రలకు ఆ యాసను అంతగా నేర్పించిన యువకుడి పేరే చరణ్.నాయుడు పేట మండలం 'పూడేరు' ప్రాంతానికి చెందిన చరణ్ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. 'అల వైకుంఠపురములో' సినిమా ఫంక్షన్ లో అల్లు అర్జున్ సార్ ను చూడటానికి ప్రయత్నించి అందుకు అవకాశం లేకపోవడంతో వెనక్కి వచ్చేశాము. అలాంటిది ఆయన తరువాత సినిమాలో నటించే అవకాశం రావడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. నా కళ్లను నేను నమ్మలేకపోతున్నట్టుగా అనిపించింది. సునీల్ గారికి .. అనసూయగారికి చిత్తూరు యాసను నేర్పించే పనిని కూడా సుకుమార్ సార్ నాకు అప్పగించారు.నాకు సునీల్ గారు అంటే చాలా ఇష్టం .. ఆయనను చూసే నేను సినిమాల్లోకి వచ్చాను. ఆయన సినిమాలో నేను చేస్తానని గానీ .. చిత్తూరు యాస నేర్పించడం కోసం ఆయన పక్కనే కొన్ని రోజుల పాటు ఉంటాననిగాని నేను అసలు అనుకోలేదు. ఇదే మాటను నేను సునీల్ గారితో చెబితే ఆయన కూడా చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అప్పటి నుంచి ఆయన నాతో చాలా క్లోజ్ గా ఉండేవారు. ఇక నా ఫస్టు షూటింగు .. ఫస్టు డైలాగ్ బన్నీ సార్ తో పెట్టారు. "ఆడే కూలోడు .. ఆడికి మనం కూలోళ్లవేంట్రా" అనే డైలాగ్ చెప్పడానికి నేను చాలా టెన్షన్ పడిపోయాను. కానీ డైలాగ్ చెప్పిన తరువాత బన్నీ సార్ నన్ను బాగా మెచ్చుకున్నారు.ఈ సినిమాను మా ఇంట్లో వాళ్లు చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఎందుకంటే నేను సినిమాల పట్ల గల ఇంట్రెస్ట్ తో కృష్ణానగర్ కి వచ్చాను. ఫ్రెండ్స్ రూమ్ లో ఉంటూ సినిమాల్లో ప్రయత్నాలు చేశాను. రూమ్ రెంట్ కూడా కట్టకుండా ఎక్కువ రోజులు అక్కడ అలా ఉండటం కరెక్ట్ కాదని అనిపించి వెనక్కి వచ్చేశాను. రెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదు .. నువ్వు రా అని చెప్పేసి మళ్లీ వాళ్లు నన్ను పిలిపించారు. అప్పటి నుంచి ఎక్కడ ఏ పని ఉందని చెప్పినా వెంటనే వెళ్లిపోయేవాడిని. అలాంటి నాకు ఈ సినిమాలో ఛాన్స్ వచ్చినందుకు నా కంటే నా ఫ్రెండ్స్ ఎక్కువ సంతోషపడ్డారు" అని చెప్పుకొచ్చాడు.



# డైరెక్టర్ ఎవరైనా బాలయ్యకు సింహం డైలాగ్ కామన్

నందమూరి బాలకృష్ణ అఖండ సినిమా తో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన అఖండ వంద కోట్లకు పైగా వసూళ్లు దక్కించుకుని బాలయ్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఇక వీరిద్దరి కాంబోలో అఖండ హ్యాట్రిక్ సినిమా గా నిలిచింది. సింహా.. లెజెండ్.. ఇప్పుడు అఖండ. ఈ మూడు సినిమాల్లో కూడా బాలయ్య ను అభిమానులు ఎలా చూడాలని ఆశ పడుతున్నారు.. ఎలా ఉంటే అభిమానులు థ్రిల్ ఫీల్ అవుతారో అలాగే బోయపాటి చూపించాడు. కనుక మూడు సినిమాలకు మూడు కూడా మంచి విజయాలను దక్కించుకున్నాయి. అందుకే ఇప్పుడు బాలయ్య తో తదుపరి సినిమాలు చేయాలనుకున్న వారు బోయపాటి ఫార్ములా ఫాలో అయితే బాగుంటుందని అభిమానులు భావిస్తున్నారు. అభిమానులు అనుకున్నట్లుగానే దర్శకుడు గోపీచంద్ మలినేని కూడా మాస్.. మసాలా.. యాక్షన్ ఫార్ములాను అనుసరించబోతున్నట్లుగా తాజాగా అన్ స్టాపబుల్ షో లో చెప్పుకొచ్చాడు.రవితేజ తో కలిసి అన్ స్టాపబుల్ షో లో బాలయ్యతో సందడి చేసిన దర్శకుడు గోపీచంద్ మలినేని ప్రస్తుతం తెరకెక్కుతున్న సినిమా గురించి పలు విషయాలను వెల్లడించాడు. బాలయ్య తో గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న సినిమా యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతుంది. ఈ సినిమా లో ఒక డైలాగ్ ను గోపీచంద్ మలినేని రివీల్ చేశాడు. రేయ్ రోడ్డు మీద జింక వచ్చిందనుకో ఎవడైనా హారన్ కొడతాడు.. అదే సింహం రోడ్డు మీదకు వచ్చిందంటే ఇంజన్ ఆపి సైలెంగ్ గా కూర్చోవాల్సిందే.. అక్కడున్నది సింహం రారేయ్ అంటూ బాలయ్య తో పవర్ ఫుల్ డైలాగ్ ను చెప్పిస్తున్నట్లుగా గోపీచంద్ మలినేని చెప్పుకొచ్చాడు.దర్శకులు మారినా.. కథలు మారిని కూడా బాలయ్య నోట సింహం డైలాగ్ లేదా బాలయ్య మరియు సింహం విజువల్స్ మాత్రం మారడం లేదు.. తగ్గడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అభిమానులు మాత్రం బాలయ్య సినిమా అంటే సింహం డైలాగ్ ఉండాల్సిందే.. బాలయ్య మరియు సింహం కలిపిన విజువల్స్ ఉండాల్సిందే అంటున్నారు. అభిమానులు మాత్రమే కాకుండా బాలయ్యతో సినిమాను నిర్మించే వారు.. బాలయ్య సినిమాలను కొనాలి అనుకునే వారు కూడా ఇవి కామన్ గా ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. అది బాలయ్య సినిమాకు సక్సెస్ ఫార్ములా కనుక ఎందుకు వదిలేయాలి అనేది కొందరి అభిప్రాయం. గోపీచంద్ మలినేని సినిమాలో బాలయ్య ను ఎంత పవర్ ఫుల్ గా చూపిస్తాడో సినిమా అంత సూపర్ హిట్ ఖాయం అంటూ అభిమానులు అంటున్నారు. క్రాక్ సినిమా లో రవితేజను విభిన్నంగా మాస్ గా చూపించి ఆకట్టుకున్న దర్శకుడు ఈసారి బాలయ్యను ఆ రేంజ్ లో చూపిస్తే ఖచ్చితంగా అభిమానులు ఫిదా అవ్వడం ఖాయం.



# కేఎల్ రాహుల్‌ను ఆకాశానికెత్తిన టీమిండియా మాజీ ప్లేయర్

వాండరర్స్: దక్షిణాఫ్రికాతో రెండో టెస్ట్‌కు ముందు టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి చివరి నిమిషంలో అనూహ్యంగా తప్పుకోవడంతో తాత్కాలిక సారథిగా బాధ్యతలు చేపట్టిన కేఎల్ రాహుల్‌పై భారత మాజీ క్రికెటర్ సబా కరీం ప్రశంసల వర్షం కురిపించాడు. రాహుల్ ఇటీవలి కాలంలో ఫార్మాట్లకతీతంగా అద్భుతంగా రాణిస్తున్నాడని, టీమిండియా సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు అతనికి అన్ని అర్హతలు ఉన్నాయని పొగడ్తలతో ముంచెత్తాడు.రానున్న దశాబ్ద కాలం రాహుల్‌దేనని కొనియాడాడు. భవిష్యత్తులో అతను తిరుగులేని నాయకుడిగా ఎదుగుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్లు కోహ్లి(టెస్ట్), రోహిత్(వన్డే, టీ20)ల గైర్హాజరీలో రాహుల్‌కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డాడు. టెక్నిక్‌తో పాటు దూకుడును ప్రదర్శించడంలో రాహుల్ దిట్ట అని.. ప్రస్తుతం కెరీర్ అత్యుత్తమ దశలో కొనసాగుతున్నాడని, ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే భవిష్యత్తులో అతనికి తిరుగుండదని ఆకాశానికెత్తాడు.బ్యాటర్‌గానే కాకుండా సారథిగా కూడా అతను ఇదివరకే నిరూపించుకున్నాడని, ఐపీఎల్‌లో పంజాబ్ కెప్టెన్‌గా వ్యవహరంచిన తీరే ఇందుకు నిదర్శమన్నాడు. భవిష్యత్తులో రాహుల్‌ను అన్ని ఫార్మాట్లలో కెప్టెన్‌గా నియమిస్తే.. జట్టును తిరుగులేని శక్తిగా నిలబెట్టడంతో పాటు క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాటర్‌గా అవతరిస్తాడని జోస్యం చెప్పాడు. ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని ఎన్నో రికార్డులు నెలకొల్పుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇదిలా ఉంటే, దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కోహ్లి స్థానంలో విహారి జట్టులోకి వచ్చాడు. తొలి రోజు లంచ్ విరామం సమయానికి టీమిండియా 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు చేసింది. పుజారా(3), రహానే(0)లు వైఫల్యాల పరంపరను కొనసాగించగా.. మయాంక్(37 బంతుల్లో 26; 5 ఫోర్లు) కాస్త పర్వాలేదనిపించినా నిలదొక్కుకునే సమయంలో అవుటయ్యాడు. క్రీజ్‌లో రాహుల్(74 బంతుల్లో 19; 4 ఫోర్లు), విహారి(12 బంతుల్లో 4) ఉన్నారు. సఫారీ బౌలర్లలో ఒలివర్ 2, జన్సెన్ ఓ వికెట్ పడగొట్టారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**